చిన్నకథ



న్యూఢిల్లీలో అక్టోబర్ 13 వ తేదీన ఇండియా ప్రభుత్వం హోంశాఖామంత్రి పండిట్ గోవిందవల్లభపంత్ అధ్యక్షతన సరిహద్దు ప్రాంతాల సంక్షేమ సలహాసంఘ సమావేశం జరిగింది

శ్రీ

మధిర భానుమూర్తి

ముందు జాగ్రత్త

సుధ కాఫీ తయారుచేసి ఏట్టుకు వచ్చే సరికి రామం కళ్లు మూసుకుని, పడక కుర్చీలో పడుక్కుని వున్నాడు. ఎక్కడనే ఒక బల్లమీద తెల్లకాగితాలు, కలం ఉన్నాయి.

''ఇదుగో! కాఫీ! '' అంది సుధ

రామం ఆ మాట విన్నాడో, లేదో సుధకి తెలియలేదు కాని, రామం మాత్రం కదలలేదు—మెదలలేదు.

''పిలిస్తే పలకరు మళ్లా కాస్సేపయాక ఇది కాస్తా చల్లారిపోయిందని నానా పొంగానూ తిస్తారు!...'' అంది కొంచెం విసుగ్గా.

అయినా గాని రామంలో మార్పేమీ కనిపించక పోయేసరికి సుధకి ఏమీ అర్థం కానట్లయింది. అతను నిజంగా నిద్రలో మునిగిపోయాడో, వాక పోస్కొత్తూ తనని బాధపెట్టేందుకు నిద్ర నటిస్తున్నాడో తెలుసుకోలేకపోయింది. కాని అంత లోనే ఒక నిర్ణయాని కొచ్చి, తొందరఒడి తను గనక ఏదేనా అన్నట్లయితే, అది ఒక్కొక్కప్పుడు ప్రమాదించి, తను అతనికి చాలా లోకువయి పోయిన సందర్భా లనేకం వున్నాయి. అందుచేత కొంచెం స్థిమితపడి, మరి కాస్త పరీక్ష చేశాక గాని ఏ నిర్ణయానికీ రాదల్చుకోలే దామె...

''ఏమండీ!...'' కొంచెం గారంగా పిలిచింది.

తను ఆశించిన మార్పేమీ అతనిలో కనిపించ లేదు. ఇదివరకు ఎవ్వోసార్లు ఎంతగా అతను నిద్రపో నించినాగాని తను అల్లా గారంగా పిలిచేసరికి నవ్వుకుంటూ లేచేవాడు. కాని ఈసారి ఆ అం[illegible]రం పని చెయ్యలేదు. అందుచేత అతను [illegible]ంగా నిద్రపోతున్నాడని నమ్మవలసి వచ్చింది

అం[illegible] ఇప్పుడు నిద్రపోతున్న రామాన్ని గనుక మా[illegible] లేపకపోవటమా? తేలలేదు. అంత కంటె [illegible]డ పట్టినప్పుడు ఎవరినైనా లేపటం అంత [illegible] కాదని తనకు తెలుసును. అందు లోనూ అతనికి అసలు కిట్టదని కూడా తను ఎరుగును కాని కాఫీ విషయంలో మాత్రం ఏ నియమాలని పాటించవద్దని, రుచిగా, వేడిగా కాఫీ తయారయినప్పుడు తనని వెంటనే లేపమని రామం ఇదివరకే సుధత్తో చెప్పాడు. కాఫీ అంటే రామానికి అంత ఇష్టం. చెప్పుట కాఫీ త్రాగి, ఒక్క సిగరెట్టు ముట్టించి రామం కబుర్లు చెప్పటం ప్రారంభించినట్లయితే ఇంక వాటికి అంతు, దరి అంటూ ఉండవు. ఆ కబుర్లు వింటూ తను ఎన్ని రోజులయినా అలాగే కూర్చునిపోగలదు. ఇది తన అనుభవంలోని విషయమే! అందుచేత ఆమె రామాన్ని లేపి, కాఫీ ఇయ్య దల్చుకుంది.

''ఒక్కసారి లేస్తారా? — కాస్త కాఫీ త్రాగి పడుక్కుందురు గాని?'' అని తట్టి లేపింది

రామం చటుక్కున కళ్లు తెరిచి, సుధని, ఆమె చేతిలోని కాఫీ గ్లాసుని చూశాడు. ''ఓ! నువ్వా!...నే నింకా ఎవరో ననుకున్నాను!..'' అన్నాడు ఆదోక మాదిరిగా ఆవులిస్తూ.

''ఏదో కల గంటున్నారు — పాపం! నావల్ల అది కాస్తా కరిగిపోయిం దనుకుంటా!...పోనీ లెండి! ఈ కాఫీ కాస్తా చప్పరించి మళ్లా కళ్లు మూసుకోండి! [illegible] ఇందమయిన కల [illegible]ంది గ్లాసు అందిస్తూ.

''[illegible] లేదు...ఏమీ లేదు...వూరికేనే [illegible] మూసుకుని, ఈ కుర్చీలో [illegible] అంతలోకే నిద్ర వచ్చేసినట్టుంది. [illegible]వ్వు లేపేవరకూ ఇంకేమీ తెలియదు'' అని గ్లాసు అందుకున్నాడు రామం.

''అయినా అంత తీవ్రమయిన ఆలోచన లేమిటో!'' అంది.

''ఆలోచనల కేమీ లేదుగాని, ఒక చిన్న పని తగిలింది. అందుకని కొంచెం ఆలోచనలో పడ వలసి వచ్చింది'' అన్నాడు.

''అంటే నాకు చెప్పకూడదేమో!''

''చెప్పకూడదేం? తప్పకుండా చెప్పవచ్చును.''

''అయితే ఇంక అభ్యంతరం ఏమిటి?''

''ఏమీ లేదు! చెప్తా విను'' అని కొంచెం కాఫీ చప్పరించాడు. సుధకేసి చూసి, గొంతు సవరించాడు.

''ఏదో గొప్ప విషయం పెద్ద ఎత్తున ప్రారంభిస్తున్నారల్లే వుంది. మీ ధోరణి [illegible] వ్యవహారం చాలాసేపు ఉండేలా [illegible]ందుచేత...''అంటూ సుధ మాట్లాడు నే మధ్యన అందుకున్నాడు రామం.

[illegible]కనే నే వినలు ఏదీ నీకు చెప్ప [illegible] ప్రతిదీ చెప్పమని బలవంతం చేస్తావు [illegible]వేసేవరకీ నీకు వినే వోపిక వుండదు [illegible] చాలా నిమ్నారంగాను, చిరాగ్గాను [illegible]రామం.

''అదుగో! అదే! మీతో బాధ! నన్ను పూర్తిగా చెప్పనివ్వరాయె! సగం వినేసరికి అయ్యగారికి అంతులేని ఆగ్రహం వస్తుంది. అక్కడ నుంచి ఆ మాటే పట్టుక్కూచుని నా ప్రాణం తీస్తూ వుంటారు. అంతేగాని నేను అన్న దేమిటో, అన బోతున్న దేమిటో వినటం అదీ ఏమైనా వుంటేనా?'' అంది సుధ

''ఇదేను అదొక్కటే తరువాయి! ఇంత వరకూ అన్నది చాలక ఇంకా క్రీమితినారు సెలవియ్య బోయేవన్నీ వినాలి! కాదూ?''

''అంతే! మీ దోరణే మీదిగాని నా గొడవ మీ కేమైనా కావలిస్తేగా?'' సుధ కోపంతో మూతి ముడుచుకుంది.

''ఏమిటి! నీ గొడవ! చెప్పు పోనీ చూద్దాం!'' రామం కూడా కొంచెం కోపం తగ్గించుకున్నాడు

''ఎందుకులెండి! నే నేమన్నాగాని తప్పుగా వుంటుంది! నా మాటలు అన్నింటిలోనూ మీకు అపార్థాలే స్ఫురిస్తాయి. నా కెందుకు?'' సుధ ఈ మాట అంటూంటే ఆమె ముఖంలో ఎంతో బాధ కనిపిస్తోంది

''చెప్పమన్నాడుగా! ఇంకా ఈ బాధలూ, సాదలూ ఎందుకు? ఉన్న దేదో చెప్పక?'' అన్నాడు రామం.

సుధకి కోపం తెప్పించడమంటే రామానికి చాలా సరదా! కాని దానికేనా మితి వుంది తనకి తెలియకుండానే ఒక్కొక్కసారి ఆ మితి మీరి తను వ్యవహరించటం, దాంతో ఆమెకి చాలా బాధ కలగటం జరుగుతూంటుంది. కాని అలా జరగటాన్ని అతను సహించలేడు.

''అవున్లెండి! నా దంతా సొద, గొడవ, చెత్త. మీరు చెప్పేదంతా చాలా మంచిది'' సుధ బాగా కోపంగా అంది.

''అబ్బబ్బ!...పెద్ద నన్ను అన్నావు — ఒక్క మాటంటే అదే పట్టుక్కూచుంటానని! మరి నువ్వు చేసిన పనేమిటి? అసలు కోపం ఎక్కువ.''

''ఆ! మీరే! మీకే కోపం ఏమీ లేదు పాపం శాంతమూర్తులు. అసలు కోపం అంటే ఏమిటో తెలిస్తేనా?'' చాలా వెటకారంగా అంది.

''ఈనాటికి నిజం చెప్పావ్! నాకు దేనికీ కోపం రాదన్న విషయం నువ్వు ఇప్పటికైనా గ్రహించగలిగినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను'' అన్నాడు రామం.

''ఆ! మరే! పాపం! భూలోకంలో శాంతం అంతా మూర్తీభవించి మీలో అవతరించింది'' ఉడుకుమోతుతనం ఎక్కువవుతోంది సుధకు.

''అక్షరాల నిజం! అసలు అది మన తత్వాలలోనే వుంది. నే నిదివరకు నుంచి చెప్తూనే వున్నాను. నువ్వు నా మాటలు సరిగ్గా వినలేదు గాని!''

''ఎందుచేతో!''

''ఎందు కేమిటి? మనం తినే తిండినిబట్టి మన తత్వాల్లో కూడా ఆ తేడా వచ్చింది ''

''అంటే?—మనం ఇద్దరం తినే తిండి ఒక రకం కాదా?''

''అవునవును! అందులోనే కొంచెం తేడా! ఇష్టాఇష్టాల్లో!''

''ఏమిటో నాకు తెలియటం లేదు!''

''ఆ! తెలియకపోవటానికేముందని? మనం మామూలుగా అనుకునే మాటే! నీ కేమో కారం అంటే బాగా ఇష్టం! నేను తీపి ఎక్కువగా తింటాను!''

''అందుచేత?''

''నువ్వు కారం ఎక్కువగా తింటూవుంటావు గనుక నీకు కోపం చాలా ఎక్కువగా ఉండటం సహజం'' స్థిమితంగా అన్నాడు రామం.

''ఓహో! ఇదా సంగతి! తమరు తీపి తింటే మాత్ర మేం? కోపాని కేమన్నా తోటు గనకనా? ఆ మాట కొస్తే మీ కున్నంత కోపం ఇంకెవరికీ లేదని నేను గట్టిగా చెప్పగలను! ఈ కబుర్లన్నీం?''

''నీకు తప్ప!'' అని కలిపాడు రామం. దాంతో ఇంక ఎంతమాత్రం సహించలేకపోయింది సుధ.

''మీకూ, మీ వాక్చాతుర్యానికీ ఒక్క నమస్కారం! నా కెందుకు ఆనవసరపు గొడవ! పనివేళాను!'' అంటూ లేచి వెళ్లిపోయింది.

''ఆరెరె! అగు! అంత తొందరయితే ఎలాగ? అసలు సంగతి ఏదో చెప్తా నన్నావు. అంతలోకే అమితంగా కోపం వచ్చి వెళ్లిపోతున్నావు. ఇంకెలాగ? పైగా కోపం లేదంటావు!'' అన్నాడు రామం.

''ఎందుకు లెద్దురూ! నా సొదంతా మీకు చెప్పి మిమ్మల్ని బాధపెట్టడం.''

''అహ! అలాగంటే ఎలా? నీ సొద నేనూ వినాలి! నా సొద నువ్వూ వినాలి! అంతేగాని, అలా ధుమ ధుమ లాడుతూ ధూమశకటంలాగ నడిచి వెళ్లిపోతే ఏం బాగుంటుంది?''

''ధూమశకటాన్నో, మరో శకటాన్నో ..పోనీద్దురూ. నా మానాన నన్ను బ్రతకనివ్వండి.''

''కాకపోతే నే నేమన్నా అడ్డువచ్చానా? అసలు సంగ తేమిటో చెప్పి మరి వెళ్లు.''

''ఊహు! ఏమీ చెప్పను'' అని లోపలికి వెళ్లబోయింది

''అంతేనా? అయితే సరేలే!'' అన్నాడు రామం.

అతను ఆ మాట అనేసరికి ఎందుకోగాని సుధ ముందుకు వెళ్లలేకపోయింది. అత నలాగ అన్నాడంటే ఇక కొంత కాలంపాటు తనతో మాట్లాడ్డని భయం ఆమెకి. అలాగ ఇదివరకు చాలాసార్లు జరిగింది అందుకని వెంటనే వెనక్కి తిరిగి,

''అది కాదండీ! మరి మీరు చాలాసేపు చెప్తే నా కాఫీ చల్లారిపోతుందని, ముందే తెచ్చుకు కూచుందామని, నేను కూడా త్రాగుతూ కూచోవచ్చునని నే ననుకుంటే ఆ మాట నన్ను చెప్పనివ్వక ఇంత కథ పెంచారు'' అంది.

''నేనా? నువ్వా? ఆ మాట నూటిగా చెప్తే పోయేదానికి ఎంత గొడవ తెచ్చావో చూడు! పైగా నన్నంటున్నావు. తెలివంటే అలాగుండాలి!''

''పోన్లెండిగాని, ఇప్పుడు తెచ్చుకుని కూచుంటాను. ఆ చెప్తా నన్న దేదో చెప్పటానికి అభ్యంతరం వుందా? ఇహనైనా చెప్తారా?''

''ఓ! నిరభ్యంతరంగా చెప్తాను. త్వరగా రా!'' అన్నాడు రామం

క్షణంలో లోపలికి వెళ్లి తన కాఫీ గ్లాసుతో హాజరయింది సుధ. సుధలోని ఉత్సాహమూ, సుధ ముఖంలోని హావభేళ చూసి చాలా తృప్తి పడ్డాడు రామం.

''ఊ! చెప్పండి'' అంది ఆత్రంగా.

''ఆ! మరేమీ లేదు. వివరంగానే చెప్తాను తొందరేమీ లేదుగాని స్థిమితంగా కూచుని విను. ముందు కాఫీ తాగు. చల్లారిపోగలదు'' అన్నాడు రామం.

''అంతా తిరిగే! అంతా స్థిమితమే! మీరు చెప్పండి!'' అంది కాఫీ చప్పరిస్తూ.

''వచ్చే దీపావళికి కథానికల పోటీ నిర్వహిస్తాం దొక ప్రముఖ పత్రిక ఆ పోటీలో ఉత్తమంగా ఉన్న రచనలకి మూడు బహుమానాలిస్తామన్నారు. మొదటి బహుమతి వంద రూపాయలు, రెండవది డెబ్బయి అయిదు, మూడవది ఏభై రూపాయలు .....కథలు ఈ నెలాఖరు లోగా పంపాలిట!''

''అయితే తమరు కూడా ఒక కథ పంపాలనుకుంటున్నారు కాబోలు! అదేనేమో ఈ ఆలోచనంతా!''

''చూశావా! సరిగ్గా కనుక్కున్నావు. అదే ఆలోచిస్తున్నాను. అంతలోనే కొంచెం కునుకు పట్టేసింది.''

''మరి అలా నిద్రపోతే ఎలాగ? మీకు నిద్రలో కూడా ఆలోచనలు బాగా వస్తాయేమోలెండి!''

''అబ్బే! అదేం కాదుగాని, ఏం కథ పంపుదామా — అని!''

''పా .టే. ! దాని కింత ఆలోచన ఎందుకు? సగం, సగం రాసినవి చాలా ఉండాలిగా మీ దగ్గర! వాటిల్లోంచి ఒకటి తీసి పంపించెయ్యండి సరిపోతుంది!'' అని తేలికగా చెప్పింది.

''ఓహో! ఎంత సులువుగా చెప్పేశావ్! ఇదేమి అనుకుంటున్నావో! పోటీ! తెలుసా? ఏదో ఒకటి పంపిస్తే ఎలాగ? ఎందరు ఎంతగా ఆలోచించి వ్రాసిన కథలు పంపుతారో! ఈ ప్రకటన చూడటంతోటే దేశంలోని రచయితలు అందరూ వారి మెదడులకి పదును పెట్టి సరి కొత్త కథని చక్కగా వ్రాసి మరీ పంపుతారు మరి వాటన్నింటితోను పోటీపడి బహుమతి కొట్టెయ్యాలంటే మనం కూడా అంతకి పది తెట్లు క్రమపడాలి! అంతేగాని ఏదో ఒకటని పంపేటందుకు వీలా?'' అన్నాడు రామం.

''అయితే అలాగే చెయ్యండి! దాని కింత ఆలోచ నెందుకు?'' అంది సుధ

''అవున్లే! నీకు ఆలోచ నెందుకు? పంచరాసి యిలు పూరిపాకే ఇస్తా రనుకున్నావా? దానికి ఎంత శ్రమ, ఎంత ఇది కావాలో తెలుసా?''

''అబ్బే! నా కేం తెలుసు — తెలియదు ''

''అయితే తెలియనట్లు పూరుకోవటం మంచిది!''

''అయితే ఎలా!'' అని మరీ ముడుచుకుంది సుధ

తిరిగి అంత తొందరగా సుధకి కోపం రావటం రామం సహించలేడు. అందుచేత ఆమెను ఎలా గేనా సంభాషణలోకి దింపాలని ప్రయత్నించాడు

''అవునుగాని, కళ్లు మూసుకుని ఈ రెండింటిలో ఏదో ఒక వేలు పట్టుకో!'' అంటూ కుడి చేతి చూపుడు వేలు, మధ్య వేలూ ఆమె ముందుకు సాచాడు.

''అదేమిటి! నేను వేళ్లు పట్టుకోవడమేమిటి? నే నేమన్నా చిన్న పిల్లనా? అడికాక నా కెందుకు? నాకు ఇవన్నీ తెలియనప్పుడు పూరుకోవటం మంచిది'' అంది సుధ.

''మాటకి మాట అప్పజెప్పేశావ్! వెల్లంపోయింది. ఇప్పు డింక బాదేముంది? పట్టుకో! నువ్వు నాకన్న చిన్నదానవేగా? అందుచేత తప్పకుండా వినికివస్తుంది. కళ్లు మూసుకుని మరీ పట్టుకో — అంతే! ఆ!'' అన్నాడు రామం.

''ఎందుకు? ముందు నన్నిలాగే అన్నీ చెప్పమంటారు — తరువాత నేను చెప్పినది నచ్చకపోతే నన్ను సాధిస్తారు. నాకు ఎందుకులెద్దురూ? ఇంకొంచెం బ్రతికిమాలించుకోవాలనే అభిప్రాయంతో అన్నది.

''నీ భర్తకి బహుమానం వస్తే నీకు కాదా ఏమిటి? ఊ! ఆలస్యం చెయ్యకు. నంద రూపాయలు, తాంతోపాటు కీర్తి, ప్రతిష్ఠ, గౌరవం ఊ! మరి పట్టుకోవాలి!'' అని తొందరచేశాడు రామం.

''అయితే వంది రూపాయలు రావటం ఖాయమేనా?''

''నేను ప్రయత్నం చెయ్యటం, రాకపోవటమూనా? ఊ! అయినా నీకు ఆ అనుమానం ఎందుకు వచ్చింది?''

''అబ్బే! అసలు ఖాయమేనా — అని — అడిగాను — అంతే!''

''అది నన్నడుగుతావేం? ఆ విషయం తెలుసుకునేందుకేగా నిన్ను ఏదో ఒక వేలు పట్టుకో మన్నాను. కళ్లు మూసుకుని జవాబు చెప్పెయ్యి మరి!'' అన్నాడు ఆత్రంగా.

''చెప్తా ననుకోండి! మరి నాకు లాభమేమిటి?'' అని బేరంలోకి దిగింది.

''అదేం ప్రశ్న? నా కథకి వంద రూపాయలు బహుమానం వస్తే, ఇంకెవరికీ లాభం? నీకు కాకపోతే?''

''అంటే?''

''ఏముందీ? నీ భర్తకి దేశవ్యాప్తంగా కీర్తి ప్రతిష్ఠలేగాక వంద రూపాయలు కూడా వస్తాయి. ఇంకేం కావాలి?''

''అదే నే నడిగేదు! నా భర్తకి వచ్చేవి తెలుసు? మరి నాకు ఏం వస్తాయని?''

''మళ్లా అల్లా వేరు చేసుకుంటావేం? నిన్ను నువ్వే? అది మనిద్దరిదీను. నా కొస్తే ఒకటీ, నీ కొస్తే ఒకటీనా? భలేదానివి!''

''ఆ! ఈ కబుర్లకేంలెండి? నాకు ఇది మిత్తంగా తేల్చి చెప్పండి! ఆ వచ్చే సొమ్ములో మీ అర్ధాంగినైన నా వాటా ఎంత?''

''ఏం? అంత నిష్కర్షగా అడుగుతున్నావ్?''

''అబ్బే! అంత్య నిష్కూర్షంకంటే ఆది నిష్కూర మంచిది చూడండి! అందుకని — ముందే అనుకోవటం శ్రేయస్కరం గదా అనుకున్నాను ''

''బాగుంది! నీ ఆలోచన చాలా బాగుంది! ఇదంతా బహుమానం వచ్చాక గదా?'' అన్నాడు.

''వస్తుందనేగా ప్రయత్నం చేసేది? సొమ్ము యితే వచ్చాకే ఇవ్వవచ్చును. కాని ఈలోగా, 'ఇంత' అని తేల్చుకునేందుకేం?''

''అది మాత్రం ఎలాగ? ఎంత వస్తుందో? ఏమిటో?''

''అదేమిటండీ! అన్నింటికీ అలా అనుమానంగా అంటారేం? ఎంతొస్తే నేం? ఆ వచ్చిన దాంట్లో సగం నా కిస్తానని మాట ఇవ్వండి చాలు!'' అంది.

''ఆ! సగమా?''

''అయ్యో! అదేమిటండీ! అంత ఇదవుతారు? అర్ధాంగికి అర్ధ భాగం ఇచ్చేందుకు కూడా వెనకాడటమేనా?''

''అబ్బే! ఏమీ లేదనుకో! అసలు ఈ వేలు పట్టుకో! జవాబు తెలుస్తుంది. అప్పుడు అన్నీ అవే తేలుతాయి'' రామం తెలివిగానే అన్నాడు

''దానికేం? ఆలాగే! ముందు మీ రది తేల్చి చెప్పండి! అప్పు డది నేను క్షణంలో తెలుస్తాను''

''అయితే అంతవరకూ ''

''ఊహూ!''

''అయితే సరే! అయినా అంత పట్టుదల ఏమిటి?''

''మీకు మాత్రం అంత పట్టుదల ఎందుకు చెప్పండి! పూరికే వచ్చే దాంట్లో ఇచ్చేందుకు అంత ఆలోచ నెందుకు? పైగా ఏరాయినా కైలరికీ కాదాయె!''

''ఆ మరే! పూరికే వస్తోంది కాదూ? నీ కలాగే అనిపిస్తుందిలే! అందులో వుంటే కష్ట సుఖాలు నీ కేం తెలుస్తాయి? మన్ను పూరికే వస్తోందని లగుకుంటావ్! దానికి ఎంత ఆలోచించాలి? ఎంత శ్రమ ఎదాలి? ఎన్ని రాయి లేరు రావటం? పిడమెత్తయినా సాయపడటం లేకపోగా కనీసం సాయశాతి అయినా పూరికే వస్తోందనేశావ్!—ఎంతో తేలికగా! మాశావా? అంత బదుర్దా ఉంది! ఎటొచ్చీ ఆదదాన్ని గనక ముందరే బైటపడ్డాను. వెర్రిదాన్ని చేసి ఆడిస్తున్నారు. అసలు మీ తెలివే, అక్కడ వుంది! నేను అడిగిన దానికి చెప్పరుగానీ'' అని కోపంగా అంది సుధ

''ఆ! చెప్పకపోవటాని కేం వుందని? ఆలోచిస్తున్నా ననుకో! కాని, ఇంతవరకూ ఏమీ చిట్టా లేదు. ఏది? నీ అవుతు పాస్తాలలో కాస్త కాఫీ ఇచ్చేయ్! అది గొంతుక దిగిన మరు క్షణం నుంచి మంచి మంచి బడియాలు పరుగెత్తుకుంటూ వచ్చేస్తాయ్! వాటిల్లో నీకు ఏది బాగా నచ్చితే అదే కథగా వ్రాసిపారేస్తాను'' అన్నాడు మాంచి హుషారుగా!

''మరి స్నానములు దంతధావనం చేసుకోకుండానే కాఫీ చేసిస్తారా?'' అని అడిగింది.

''అదెంత పని! నువ్వు అలాగ కాఫీ కలిపి తీసుకురా! నేను క్షణంలో కాలకృత్యాలు తీర్చుకు వస్తానంటాను'' అంటూ టూత్ పేస్టు, బ్రష్, తుండు గుడ్డతో సహా పెరట్లోకి వెళ్లాడు రామం.

అతి త్వరగా తన కార్యక్రమం ముగించుకొని వచ్చేసరికి వేడి కాఫీ సిద్ధం చేసింది సుధ. అది అందుకుని చప్పరిస్తూ సగరెట్టు ముట్టించాడు. తన కాఫీ గ్లాసు తెచ్చుకుని నెమ్మదిగా రామం ప్రక్కన జేరింది సుధ.

కాఫీ త్రాగటం పూర్తిచేసి, సిగరెట్టు పొగని వలయాకారాలుగా వదులూ, తన నేర్పుకి మురుసుస్తూ, ఆ వలయాలోకే తదేకధ్యానంతో చూస్తూ దీర్ఘాలోచనా నిమగ్నుడై ఉన్నాడు రామం. అటువంటప్పుడు అతన్ని పలకరించ దానికి కొంచెం సంకోచించింది సుధ. కాని ఎంత సేపటికీ అతను మాట్లాడకపోతే తన్ను ని సరయి పలకరించిం దామె!

''అవును. పోనీ ఏదో ఒక కథ వ్రాసి పంపెయ్యకూడదూ?''

''ఊహు! అలాగ కుదరదు. నరి కొత్తది ఆలోచించి చక్కగా వ్రాయాలి!''

''మరి ఏమీ ఇంకా తట్టలేదూ?''

''లేదు. అదేగా ఆలోచిస్తున్నా! ఒక మోస్తరు కథ లాభం లేదు. చాలా గొప్పగా ఉండాలి!''

''ఉంటే మంచిదే!''

''అదేమిటి — ఉండి తీరాలంటూవుంటేను. అంతే! ఉండి తీరవలసిందే!''

''అలాగే! మీ ఇష్టం!''

''మరి నువ్వు కూడా రాత్రంతా బాగా ఆలోచించిపెట్టున్నావు — నీకు ఏమీ తట్టలేదా?''

''నా కేం తెలుస్తుంది? మీ వాదన్తంగాని? రోజూ ఏదో ఒకటి వ్రాస్తూండే మీకే ఎంత ఆలోచించినా ఒక్క కథ దొరక్కపోతే నాకు ఏమి దొరుకుతుంది?''

''అలా కాదులే! ఏ పుట్టలో ఏ పాముండో! ఎవరికి తెలుస్తుంది? ఒక్కొక్కప్పుడు నీలాంటి వాళ్లకే మంచి కథా వస్తువులు దొరుకుతాయి అందుచేత నువ్వుకూడా ఆలోచించు.''

''నేనూ ఆలోచిస్తా ననుకోండి! కాని, మీరు మాత్రం మానకూడదు. ఇవాళంతా సెలవే గనుక ఇంటిపట్టున కూచుని ఏం కథ వ్రాయాలో తేల్చెయ్యండి. వ్రాయటం శేషయినా ప్రారంభించవచ్చు'' అంది సుధ.

''అది సరేగాని మధ్యాహ్నానికి పెనరట్లు వేయించు !''

''ఏం? విశేషం?''

''మరి బాగా ఆలోచిస్తూంటాను కాదూ? ఆలోచన ఎక్కువయినప్పుడు బుర్ర వేడెక్కుతుంది. పెనరట్లు తింటే ఆ వేడి తగ్గిపోతుం దని మా అమ్మమ్మ చెప్పింది. అందుకని.''

''ఓహో! మరి మీ నాయనమ్మగారు ఏం తినమన్నారో చెప్పండి అన్నీ కూడా చేసి పెడతాను. పాపం! తిందురుగాని'' అంది సుధ.

''పోనీలే! నువ్వు చెయ్యనూ వద్దు, నేను వ్రాయనూ వద్దు''

''అదేమిటి? అంతలోనే మళ్లా ఏదో ఉపద్రవం పుట్టుకొచ్చింది!''

''ఉపద్రవాని కేముంది? నువ్వేమో శ్రమ పడి ఏమీ చెయ్యలేవు. నే నేమో అన్ని హంగులూ వుంటేనేగాని కథ వ్రాయనేలేను. ఇక మనిద్దరికీ ఎలా కుదురుతుంది?'' అన్నాడు రామం.

''ఇదీ బాగానే వుంది. ఇంతకీ నే నేమన్నానని అంత కోప్పడడానికి?'' సుధ రాజీ మార్గంలోకి వచ్చేసింది — లేకపోతే తనకి రాబోయే ఏభై రూపాయలు పోతాయనే భయంతో.

''ఇలా అంటే ఏభై రూపాయలు పోతాయని భయపడి మళ్లా రాజీకి వచ్చావుగాని, ఇందాకటి నుంచీ అంత వెటకారం ఎందుకు? ఇదుగో మళ్లా చెబుతున్నాను విను. మన ఒప్పందం ప్రకారం గాక దానికి ఏమాత్రం విరుద్ధంగానైనా మనలో ఏ ఒక్కరం ప్రవర్తించినా గాని నా ప్రయత్నం నేను విరమించుకుంటాను. అంతే!'' అన్నాడు

''సరేలెండి! మహానుభావా! ఒప్పుకున్నాను, దిగాను. ఇంకిప్పుడు ఎందు కివన్నీ?'' అంది చేతులు జోడించి దణ్ణం పెడుతూ.

''ఛస్! దీర్ఘ సుమంగళీ భవ! అయితే చూడు! నీకు నిజంగా ఇష్టం లేకపోతే ఇప్పుడైనా సరే ఏం బాధ లేదు చెప్పెయ్యి మానేద్దాం'' అన్నాడు

''ఇదొకటి! బెదిరింపు! ఇంక ఎందు కవన్నీ. నీకు ఎగ్గా ఒంటి గంటయినదికి పెనరట్లు తయారు చేసి పూరీ నాది! ఇంక పోనీలు ఎందుకు? మీరు ఆలోచిస్తూండండి! నేను వంట చేసుకు వస్తాను'' అంది సుధ

ఎవరి వంటింట్లోకి వెడుతూండగా ఆమెకు చూసి, ఆమె అమాయకత్వానికి జాలిపడి, 'పిచ్చి పిల్ల' అనుకున్నాడు రామం.

ఆ రోజల్లా ఇంటిదగ్గరే గడిపి, శ్రీమతి రోజుకి ఒకటి చొప్పున పెనరట్లు, పకోడీలు ఒకటి తట్టలించు కున్నా గాని కథావస్తువు మాత్రం దొరక లేదు రామానికి. అదే విధంగా అనేక విధాల పిండివంటలు చెప్పి చేయించుకుంటూ రోజులు వెళ్లబుచ్చాడే గాని అసలు విషయం ఏమీ తేల్చ లేదు సుధకి ఇది కొంచెం బాధగానే వుంది ఈ వంకపెట్టి లన్ని రుసులూ, మనుసులూ తీర్చుకుంటూ కాలక్షేపం చెయ్యటమే గాని, కథ విషయం తేల్చి చెప్పకపోవటం బాధగానే వుంటోంది ఆయనగారి పని ఏమీ జరగటం లేదుగాని, తనకి మాత్రం ఆ రోజు కా రోజు పని ఎక్కువయిపోతోంది అయితే ఈ అభిప్రాయాలని లోపలే దాచుకుంటూంది సుధ పైకి చెప్పినట్లయితే, తనని ఏడిపించడంకోసమనేనా మానివెయ్యగలడు. అప్పుడు తనకే నష్టం. అందుకనే ఆమె ఓపిక పట్టింది.

ఇలాగే రోజులు గడుస్తూండగా సుధ ఒక రోజున రామం దగ్గరికి వచ్చి, ''ఏమండీ!'' అని పిలిచింది.

ఆ పిలుపునుబట్టి తెలుసుకోగలిగాడు రామం ఆమె ఏదో అడగటానికి వచ్చిందని.

''ఊ!'' అన్నాడు ఆమె వంక చూడకుండానే.

''మరేం! శారదమ్మా, సుశీలా వాళ్లు మంచి చీరలు కొనుక్కున్నారండీ!''

''ఓహో!''

''అవి చాలా బాగున్నాయి కూడా!''

''.....''

''మనం క్రితం వేసంగి సెలవుల్లో వెళ్లినప్పుడు చూశాం — చూడండి. సరిగ్గా అదే రకం చీరలు.''

''ఆ!''

''అవాళ నేను బాగుందన్నానే? సరిగ్గా అలాంటి చీరే ఇంకా ఒకటి కొట్లో వుందటండీ!''

''ఊ!''

''అచ్చంగా అటువంటిదే నట! అందరూ చెప్పారు ''

''బాగుంది!''

''ఆహా! బాగుందంటే కాదు.''

''మరి ఏం చెయ్యను?''

''ఎలాగూ వెంకుగనకి చీర కొనుక్కోవాలి గనుక!''

''ఊ! కొనుక్కోవాలి గనక?''

''ఆ చీర నేను కొనుక్కుంటే'' అని నసిగింది.

''కొనుక్కో. నా కేం?''

''నిజమేనా? థాంక్స్! మీరు ఎంత మంచివారండీ! మరి ఎప్పుడు వెడదాం బజారుకి?''

''నే నెందుకు? నువ్వు వెళ్లి వచ్చెయ్ చాలు!''

''అదేం? మీరు రానట్టేనా?''

''నాకు తీరుబడి లేదు ''

''అయితే మీ ఇష్టం. మరి డబ్బు ఇస్తారా?''

''ఎందుకూ?''

''ఎందుకేమిటి? చీర కొనుక్కునేందుకు? మీ రన్నీ మరీ చిత్రంగా మాట్లాడుతారు.''

''నువ్వు కొనుక్కుంటా నన్నావుగా! నేను డబ్బివ్వటం మేమిటి?''

''మరి డబ్బు లేందే నే నెల్లా కొనుక్కోగలను?''

''ఏమో! మరి ఎలా కొంద మనుకున్నావ్?''

''మీ రిస్తారు గదా అని.''

''ఇది ఇంకా బాగుంది. నా దగ్గర మాత్రం డబ్బెక్కడిది?''

''పోనీ, మీ రంత బాధ పడవద్దు లెండి! నా డబ్బు నా కివ్వండి — చాలు!''

''నీ డబ్బేమిటి? నువ్వు నా దగ్గర ఏమీ డబ్బు దాచలేదే?''

''ఆదేనండి! నా ఏభై రూపాయలూ ఇచ్చెయ్యండి. నేను కొనుక్కుంటా!''

''ఏ ఏభై రూపాయ లేమిటి?''

''అయ్యో! ఎంత చిత్రమండి! నా ఏభై రూపాయల మాట అప్పుడే మర్చిపోయారా? అ. వ్వు'' అంటూ అరిచేశో నోరు మూసుకుంది.

''ఏభై ఏమిటి చెప్పా!'' అంటూ ఆలోచనలో పడ్డాడు రామం.

''తెలవంటే అలా గుండాలి! రేపు రాబోయే వంద రూపాయల బహుమానంలోను ఏభై నా కిస్తాన మీరు ఒప్పుకోలేదూ?''

''వంపనే! అదా! ఇంకా ఏమిటో నను కున్నాను. నేను నీకు అర్ధ భాగం ఇవ్వటానికి ఒప్పుకున్న మాట నిజమే! కాదనను. కాని, బహుమానం వచ్చాక!'' అన్నాడు రామం.

''రాకేం చేస్తుంది? అదే వస్తుంది?'' అంది మంచి ధీమాగా.

''కాని ఇంకా నేను కథేనా పంపలేదాయె! కనీసం వ్రాయటమేనా ప్రారంభించటంలేదాయె! అప్పుడేనా?''

''ఆ! మీరు తలుచుకుంటే వ్రాయటం ఎంతసేపు? పంపటం ఎంతసేపు?''

''పోనీ అలాగే అనుకున్నాగాని, మనదానికే మొదటి బహుమతి వస్తుందనేమిటి?''

''ఇది బాగుంది! వస్తుందనే పంపుతాము గాని, రాదని పంపుతామా?''

''చూశావా? నీతో ఎంత మార్పు వచ్చేసిందో! అవసరం నీదయేసరికి నామీద, నా కథ మీద నీకు అమితమైన విశ్వాసం బయలు దేరింది ఏదేనా అంతే ననుకో!''

''ఇదివరకు నేను మిమ్మల్నిగాని, మీ కథల్ని గాని వేళాకోళం చేశానా?''

''అబ్బెబ్బే! ఎంత మాట! ఒకవేళ చేసివున్నా గాని, అది ఇప్పుడు తలపెట్టవలసిన విషయం కాదు '' అన్నాడు రామం సీరియస్‌గా.

''మహానుభావా! ఇదివరలో ఎరిగో, ఎరక్కో మీయెడల చేసిన అపరాధానికి మన్నించండి! వేడుకుంటున్నాను. ఇంతకన్న ఏం చెప్పను?''

''ఏం? ఇంకా ఏదేనా అవసరమైతే నిస్సంకోచంగా చెప్పగలవు; చెయ్యగలవు. నీ అవసరం అలాంటిది!''

''సరే! మీ ఇష్టం! మీరు అనటం ధర్మం! నేను పడటం ధర్మం!''

''ఓహ

వ్యాసపత్రం

రైతాంగ సిద్ధాంతాలు

కేపిటలిస్టు వ్యవస్థవల్ల సమాజంలోని అన్ని వర్గాలు దోపిడికి గురికాగలవని, అందువల్ల దోపిడిచేసే వర్గాలు—దోపిడి చేయబడే వర్గాలు అనేవి వుండగలవంటూ కార్మికులమీద మొగ్గు చూపే మార్క్సిస్టు గ్రంథ రచనలు చాలా జరిగాయి. వీనిని కాదని కార్మికులకంటె రైతాంగం హెచ్చుగా దోపిడి చేయబడుతున్నదని నిరూపించడానికి ప్రొఫెసర్ ఎన్. జి. రంగాగారు ''క్రెడో ఆఫ్ వరల్డ్ పెజెంట్రీ'' అనే గ్రంథాన్ని వ్రాశారు. ఇంగ్లీషులో వున్న ఈ 500 పేజీల గ్రంథం మూల్యం ఏడున్నర రూపాయలు. ప్రతులకు ఇండియన్ పెజెంట్ ఇన్‌స్టిట్యూట్ నిడిబ్రోలు పి. వో. ఆంధ్ర లేదా ది ఇండియన్ ఫారిన్ ఎఫ్‌ర్స్ అసోసియేషన్ 96 నార్త్ ఎవెన్యూ, న్యూఢిల్లీ.

''రైతులు, కళాకారులు కోరుతున్న సాంఘిక న్యాయం'' అనే శీర్షికతో ప్రారంభమైన ఈ 17 అధ్యాయాల గ్రంథం, ''కిసానులు, కళాకారుల కలయికకు పుత్తమైనవి. సహకార సంఘాలు'' అనే అధ్యాయంతో పూర్తి అవుతున్నది. అనుబంధంగా మరి నాలుగు భాగాలు, ఆచార్య రంగాగారి ప్రసంగాలు కూడా దీనిలో చేర్చారు.

ఈ గ్రంథం మొత్తంమీద గమనీయమైనదిగా వుంది. ప్రొఫెసర్ ఆర్. హెచ్. టానే వంటి వారు ''16 వ శతాబ్దంలో వ్యవసాయం'', ''మతం—కేపిటలిజం అభివృద్ధి'' వంటి గ్రంథాలు వ్రాశారు. అయితే వానిలో పలె వ్యవసాయమువేదాన్ని ఒక విషయంగా (సబ్జెక్టుగా) ఆచార్య రంగా పరిశీలించలేదు. ప్రొఫెసర్ సోరోకిన్ వంటి వారు ''కేపిటలిజం అభివృద్ధిలో పరిశోధనలు'' అంటూ పశ్చిమ యూరప్‌లో ఫ్యూడలిజం నుంచి కేపిటలిజం ఎలా పరిణామం చెందినదీ పరిశీలించారు. అలా ఆచార్య రంగాగారు ఒక ఖండానికి, లేదా ఒక ''ఇజా'' నికి మాత్రమే తమ గ్రంథాన్ని పరిమితం చేయలేదు. డాక్టర్ మిత్రానే, వంటివారు ''రైతు కూలి వ్యతిరేకంగా మార్క్స్'' అనే గ్రంథంద్వారా రైతులభ్యుదయ పోత్రమ చిత్రించారు. శ్రీ అశోక మెహతావంటి వారు ఒక వర్గంగా రైతుల పట్ల కమ్యూనిస్టు నాయకుల దృక్పథాలు అర్థికంగా ఎలా మారుతూ వచ్చాయో శాస్త్రీయంగా పరిశీలన చేశారు. ఆచార్య రంగాగారు అలా రైతులకు మాత్రమే కాక ''కిసానులకు—కళాకారులకు'' తన రచనను విస్తరించేశారు. కనకనే ఈ గ్రంథాన్ని చదువుతున్నకొలదీ రైతాంగం అంటే ఎవరు? ఎలాంటి రైతును దృష్టిలో వుంచుకొని ఈ రచన సాగుతున్నది? అనే అనుమానాలు కలుగుతాయి. ఎగ్రికల్చరిస్టు, కల్టివేటర్, ఫార్మర్, పెజెంట్, పెసెంట్, ఎగ్రికల్చరల్ క్లాసెస్, కిసాన్, ఎగ్రికల్చరల్ మాసెస్ అనే ఆంగ్ల పదాలను స్వేచ్ఛగా రచయిత వినియోగించారు. కలోయిలో రైతు, ఫ్యూడల్ రైతు, గణ సమాజాల రైతు, కేపిటలిస్టు రైతు, కమ్యూనిస్టు రైతును సమానంగా పరిగణించారు. ఈ పదాలకు సందర్భానుసారంగా అర్థాలు చెప్పుకొనవలసిందేకాని, ఆర్థిక శాస్త్రంలో వానికి రూఢి మయివున్న నిర్వచనాలు చెప్పుకోవడానికి వీలు లేదు. ఈ పదాలకు తన నిర్వచనాన్ని రచయిత ఇచ్చివుంటే ఈ గ్రంథం పాఠకునికి మరింత సులభగ్రాహ్యమయ్యేది.

రైతు కష్టపడి పండించిన పంటలు వాడకందారుకు అందేలోగా మధ్యనున్న వ్యాపారులు, వడ్డీ వ్యాపారులు, బ్యాంకులు, కో—ఆపరేటివ్ బ్యాంకులు, చిల్లర వ్యాపారులు, రైల్వేలు, లారీలు, టారిఫ్ ఏర్పాట్లు, కరెన్సీ నోట్లు చెలామణి, భూస్వాములు, అధికార వర్గాలు అందరూ ''కీలకమైన సర్వీసులు'' గా రైతాంగపు ''అదనపు విలువను'' దోపిడి చేస్తారని రైతాంగం మాత్రం ధరల మాంద్యం వున్నా, నిరుద్యోగం వున్నా, సన్లయి, డివిడెండుల కుతంత్రాలవల్ల ధరలు రాకపోయి నా వుత్పత్తి నికొనసాగిస్తూనే వుంటారని ఆచార్య రంగా ఈ గ్రంథంలో చెప్పి ఇందుకోసం ''లా ఆఫ్ కీ సర్వీసెస్'', ''ప్రొడక్షన్ అండర్ డ్యూరెస్'' అనే రెండు సిద్ధాంతాలు చేశారు. ఈ సిద్ధాంతాలను ఆధారంగా చేసుకొని, ''గ్రామీణ వ్యవస్థను కేపిటలిస్టు శక్తులు ఎలా కైవశం చేసుకొని విచ్ఛిన్నం చేశాయో, ఇందులో ప్రభుత్వాలు కేపిటలిజానికి ఎలా అండగా నిలిచాయో, రైతుల వ్యవసాయపు భర్చులు కృత్రిమంగా ఎలా పెరిగిపోయాయో చివరకు వ్యవసాయ మనేది నష్టమైన పరిశ్రమగా ఎలా నిలబడిందో, సంపదలు కనుమరుగుగా పల్లెల నుంచి పట్టణాలకు ఎలా తరలతున్నాయో, వలస దేశాల ప్రజలను ఇంపీరియలిస్టులు ఎలా దోపిడి చేస్తున్నారో, ప్రపంచ మార్కెట్లవల్ల వ్యవసాయం తన ప్రాధాన్యాన్ని ఎలా కోల్పోయిందో, చివరకు అంతర్జాతీయ వాణిజ్యంలో ఆయా దేశాల మధ్య ధరవరలు రైతాంగానికి లాభదాయకంగా ఎలా నిర్ణయం కావాలో,'' శీర్షికల వారీగా ఈ గ్రంథంలో ఆచార్య రంగా సమగ్రంగా వివరించారు. ఇక్కడితో రైతాంగ చరిత్రలో ఆర్థిక విభాగం సమాప్తమౌతుంది.

ఈ విభాగం చదువుకున్న తరువాత ఆర్థిక శాస్త్ర పరిచయం గల వారికి కొన్ని అనుమానాలు సహజంగా కలుగుతాయి. ఒకటో అదనపు విలువ అనేది వ్యవసాయంలో ఎప్పుడు ఏర్పడుతుంది? వ్యవసాయోత్పత్తులు ఎప్పుడు వస్తువుల రూపాన్ని పొందుతాయి. ఉదాహరణకు— ఒక కూలివాడు ఒకరిదగ్గర రెండు రూపాయల కూలిరేటు చొప్పున ఒక రోజు పనికి కుదిరాడు. ఆ రెండు రూపాయలు యజమానికి రావడానికి ఆ కూలి ఆరు గంటలు పని చేస్తే సరిపోతుంది. కాని వాస్తవానికి పది గంటలు పని చేస్తాడు. దానితో నాలుగు గంటల పనివల్ల తన యజమానికి అదనపు విలువను ఆ కూలి సృష్టించి పెడుతున్నాడు. అదనపు విలువ సిద్ధాంతాన్ని వివరించడానికి సామాన్యంగా చెప్పుకొనే ఉదాహరణ ఇది. దీని ప్రకారం రైతాంగం వుత్పత్తిలోని అదనపు విలువను లెక్కగట్టడానికి దేశాలవారీగా ప్రపంచం మొత్తంమీద జరిగే వ్యవసాయపు అధికోత్పత్తుల లెక్కలను మాత్రమే రచయిత పుదూహరించారు. కేవలం అధికోత్పత్తిని బట్టి రైతాంగం వుత్పత్తికి అదనపు విలువను స్థిరపరచారు. కాని మార్క్సిజంలోపలి ఆ అదనపు విలువ పరిణామాలను సహేతుకంగా సూత్రబద్ధంచేసి పూర్తి నిరూపణ చేయలేదు.

మరొక ఉదాహరణ—ఒక రైతు పొగాకు పంట మాత్రమే వరడిస్తాడు. తినకు కావలసిన నిత్యజీవితావసర వస్తువులను మార్కెట్‌లో కొనడానికిగాను ఆ పొగాకు మరొకరికి విక్రయించి, డబ్బు తీసుకొని, దానితో అవసరంవున్న వస్తువులు కొనుక్కొంటాడు. ఆ విధంగా పండించిన పంటను మార్కెట్‌లో విక్రయానికి పెట్టినప్పుడు మాత్రమే అది వస్తురూపం పొందుతుంది. దానికి మారకం విలువ అనేది ఏర్పడుతుంది. తద్వారా అదనపువిలువదోపిడి చేయబడుతుంది. అలా కాకుండా రైతు తాను పండించుకున్న ఆహార ధాన్యాలను తన కుటుంబంలోనే వాడుకున్నప్పుడు అది వస్తు రూపం పొందదు. స్వయంపోషక వ్యవసాయంలో వుత్పత్తి ఇలా వస్తురూపం పొందనప్పుడు ''కీలక సర్వీసులు'' దోపిడి వుండదు.

కనకనే వ్యవసాయం పొందిన పరిణామాలు అంటే కుటుంబ పోషణకోసం ఉత్పత్తి చేసే దశనుంచి, మార్కెట్‌కోసం పంటలు పండించే దశకు వ్యవసాయం పొందిన పరిణామాలను, వానిద్వారా రైతుల ఉత్పత్తి శక్తులలోను, వారి ఉత్పత్తి సంబంధాలలోను వచ్చిన మార్పులను రచయిత ఆర్థిక శాస్త్రాచార్యుడుగా శాస్త్రీయంగా, సంతృప్తికరంగా స్పష్టపరచలేదనే భావం పాఠకునికిమిగిలి పోతున్నది. వ్యావసాయిక రంగాన్ని కాదని పారిశ్రామిక రంగం ముందుకు పోవడంలో రైతాంగంలో వస్తున్న మార్పులు వడ్డీవ్యాపారులుగాను, మిల్లర్లుగాను, కమీషన్ వ్యాపారులుగాను, చిన్న పరిశ్రమలకు పెట్టుబడి దారులుగాను, రైతులు మారడాన్ని నిష్పక్షికంగా బయట పెట్టలేదనే నమ్మకం కలుగుతున్నది. ఆదిలోనే చెప్పినట్టు, రైతాంగం అంటే ఏమిటో రచయిత ముందుగానే నిర్వచనం చెప్పి వున్నట్టయితే ఇలాంటి అనుమానం పాఠకునికి కలిగేది కాదేమో!

అయితే, 13 వ అధ్యాయం నుంచి వున్న భాగాలను చదివినప్పుడు రైతాంగం అనేదానికి తన నిర్వచనాన్ని రచయిత ఎందువల్ల చెప్పలేదో పరోక్షంగా తెలియవస్తుంది.

రైతులను పేద, మధ్యమ, ధనికతరగతులుగా విభజించడం రైతాంగాన్ని విభజించి పాలించే లెనినిస్టు వ్యూహంకింద (378వ పేజీ) రచయిత జమకట్టారు. వ్యావసాయిక వర్గాలను ''శాశ్వతమైన, అభ్యుదయకరమైన, సాయుకత్వం వహించదగిన, పరిపాలనా దక్షతకలిగిన, చరిత్రాత్మకమైన అనుభవం కలిగిన ఉమ్మడి విస్తృత వర్గంగా'', నిరూపించారు; నిర్ధారణ చేశారు. ఇందుకు దాదాపు అయిదు అధ్యాయాలు ఉద్దేశ పూరితమైన వర్గ దృక్పథంతో వ్రాశారు. కమ్యూనిస్టు గ్రంథాలలోని నిశితమైన ఎమర్కృతా దోరణిని, వర్గద్వేషాన్నిరెచ్చగొట్టే వాదనాపద్ధతిని, వర్గ చైతన్యాన్ని మనస్సుకు పట్టించేశైలిని, అద్భుతంగా ప్రదర్శించారు. మార్క్సిస్టులకొని కార్మికుల కంటే రైతాంగమే ఎక్కువగా దోపిడి చేయబడుతున్నదని రైతాంగపు ఆర్థిక చరిత్రను వ్రాసిన ఆచార్య రంగా మార్క్సిస్టుల ''వర్గ కలహ'' సిద్ధాంత బద్ధమైన, ''కార్మిక నియంతృత్వ''సూత్రాలను ప్రమాణంగా తీసుకొని ''రైతాంగ రాజ్యస్థాపన'' మార్గాన్ని చూపుతూ రైతాంగ వర్గ రాజకీయ చరిత్రను సృష్టించారు. కనక మార్క్సిస్టుల సిద్ధాంతాలను ఆమోదించిన వారు ఆచార్య రంగాగారి సిద్ధాంతాలను కూడా ఆమోదించక, పర్షించక తప్పదు. అయితే, మార్క్సిస్టుల రచనలు ఎలాంటి వివర్శులకు గురి అవుతున్నవో ఆచార్య రంగా రచనకూడా అదే విమర్శకు గురికావడం అవసరం కాబోదు.

పోతే, సామాన్యుల దృష్టినుంచి చూచినప్పుడు ఆచార్య రంగాగారి వాదనలో పరస్పర విరుద్ధాలు కొన్ని కనిపిస్తున్నాయి. ఆయన అభిప్రాయంలో రైతుకు సొంతభూమిని సాగుచేసుకోనడమనేది ప్రాథమికమైన ఆర్థిక స్వాతంత్ర్యం. సొంత భూ వనతి అనేది సొంతంగా పనిచేసుకోనడానికి ప్రధాన ప్రాతిపదిక. రైతు స్వామ్య మనేది రైతాంగానికి మూలకందం. కనకనే రైతాంగ సిద్ధాంతాల ప్రకారం వ్యవసాయ కూలీలకు భూములు యిచ్చి, వారిలో రైతుస్వామ్యాన్ని బలపరచడం రైతాంగాన్ని అభివృద్ధి చేయడమే కాగలదు. కాని అందుకు విరుద్ధంగా గవర్నమెంటు బంజరుభూములను, ప్రాజెక్టుప్రాంతాలలోనివానిని పెద్ద యజమానుల మిగులు భూములను వ్యవసాయ కూలీలకు ''సహకార వ్యవసాయానికి'' యివ్వాలనడం (469 వ పేజీ) సహేతుకం కాగలదా? అలా అయితే యజమానులుగా వుండే కిసానులు, సాగుచేసే కిసానులు, పాలేర్లుగా వేత నాలు సంపాదించే కిసానులు అనే మూడు రకాల కిసానులు (470 వ పేజీ) విడివిడిగా దేనికి ఉండాలి? అందరినీ సహకార వ్యవసాయంలో సమాన భాగస్వాములను చేయకూడదా?

ఆచార్య రంగా ఇలా చేయడాన్ని కాదనరు. అయితే, రైతు స్వచ్ఛందంగా సహకార వ్యవసాయంలో చేర్చవమ్చునంటారు. తాను కాదనుకున్నప్పుడు, సాంఘిక వ్యతిరేక ధోరణి కానవచ్చినప్పుడు, తన తత్వానికిసరిపడనప్పుడు దానినుంచి బయటికి వచ్చివేసే స్వేచ్ఛమాత్రం రైతుకు వుండాలంటారు. (500వ పేజీ) రైతుసొంతభూమిని కలిగి వుండడం పాపం కాదని, కుటుంబం ఏమౌతుందనే దృష్టి లేకుండా భూములను దానంగా యిచ్చివేయడాన్ని హర్షించలేమంటారు: (468 వ పేజీ) అయితే వ్యవసాయ కూలీలకు మాత్రం ''సహకార స్వామ్యం'' ద్వారా ఆర్థిక స్వాతంత్ర్య ప్రయోజనాలను సమకూర్చవమ్చునంటారు. (469 వ పేజీ) ఈ వాదన న్యాయం కాగలదా?

ఇక కౌలుదారుల విషయంలో మరొక రకం దృక్పథం కానవస్తున్నది. సొంతసాగు చేసుకొనే రైతులు, అప్పుడప్పుడు ''ప్రశాంతికి,'' ''ఆరోగ్య వంతులు కావడానికి'', ''పిల్లల చదువుకు'' సెలవుతీసుకొనే అవకాశం ఉండాలని ఆచార్య రంగా అభిప్రాయపడుతున్నారు. (568 వ పేజీ) ఈ పరిస్థితులలో రైతు—కౌలుదారు సంబంధం ''సెలవుమీద వున్న ఉపాధ్యాయునికి తాత్కాలికంగా ఆపదనిని నిర్వహించే ఉపాధ్యాయునికి'' మధ్య వుండే సంబంధంవంటిది ఉండాలంటారు. దీనికోసం కౌలు కాలపరిమితి అయిదునుంచి పదినంవత్సరాల వరకూ వుండాలి. కౌలురేటు నికర రాబడిలో సగానికి, లేదా అసలు రాబడిలో మూడవవంతుకు మించరాదు. సంవత్సరం ముందుగా నోటీసు యిచ్చి రైతుసొంత సాగు ప్రారంభించాలి. (469 వ పేజీ) ఇలా అయితే కౌలుదారుల జీరాయితీ హక్కులు సంగతి ఏమిటి? వారు రైతుస్వామ్యాన్ని పొందడం మంటూ వుండదా?

ఈ విధంగా రైతుస్వామ్యం, సహకార వ్యవసాయం సమస్యలపై గ్రంథం చివరి భాగాలలో కానవస్తున్న పరస్పర విరుద్ధమైన సూచనలు, వాదనలు పాఠకుణ్ణి తికమక పరుస్తూ రచయిత చేసిన రైతాంగ సిద్ధాంతాలపట్ల ఉత్సాహాన్ని తగ్గిస్తున్నవి.

—వి. వి. నరసింహారావు

రాడార్ నుంచి రోదసీ నౌకవరకు..

"విజ్ఞానవాహిని" గ్రంథాల పరిచయం

విజ్ఞాన శాస్త్రం వికసిస్తున్న కొలదీ దాని ప్రభావం మన నిత్య జీవితంలో అడుగడుగునా ప్రత్యక్ష మౌతున్న కొలదీ విజ్ఞాన విశేషాలు అన్నింటినీ అందరికీ అందుబాటులోకి తీసుకు రావలసిన అవసరం హెచ్చుతున్నది. విజ్ఞాన శాస్త్ర వేత్తలు ప్రయోగ శాలల్లో సాధించిన సత్యాలను తెల నొప్పి కలిగించే అంకెలు, క్లిష్టమైన సూత్రాలు ప్రమేయ లేకుండా సామాన్య ప్రజలకు సులువుగా సుబోధక మయ్యేటట్లు వివరించడం వాంఛనీయం.

ఈ లక్ష్య సాధనకోసం తెలుగు నాట అందరికంటె ముందుగా కృషి చేసిన ఘనత శ్రీ కందుకూరి వీరేశ లింగం పంతులుగారికి, శ్రీ కొమర్రాజు లక్ష్మణ రావుగారికి చెందాలి. ఆ రోజులలో—అంటే 1892 ప్రాంతంలోనే మొదటి సారిగా ''జంతు శాస్త్రం'' అను శాస్త్ర గ్రంథం ప్రచురితమైంది. శ్రీ లక్ష్మణరావుగారు దేశహితైక దృష్టితో విజ్ఞాన చంద్రికా మండలిని స్థాపించి, విజ్ఞాన శాస్త్ర విద్యార్థులను చేరదీసి వారివారి అభిమాన విషయాలపై వైజ్ఞానిక గ్రంథాలు రచింపజేసి ప్రచురించారు. మరికొంతకాలం పిమ్మట శ్రీ కాశీపట్నపు కొండయ్యగారు ''విశ్వరూపం'' రచించి ఒక నూతన దృక్పథంతో వైజ్ఞానిక రచనలు సాగించడానికి పరవడి పెట్టారు. అటు పిమ్మట ఉపాధ్యాయ వృత్తిలో వున్న కొందరు ప్రముఖులు వైజ్ఞానిక గ్రంథ రచన సాగించారు. సామాన్య ప్రజలకు సయితం విజ్ఞాన శాస్త్రాలలో అభిరుచి కలిగే టట్టుగా శాస్త్ర విషయాలను రచించడం ఇప్పుడు విరివిగా సాగుతున్నది. ఐదేళ్ల క్రితం నుంచి తెలుగు సాహిత్యంలో వైజ్ఞానిక వాఙ్మయశాఖ మిగతా శాఖ లన్నింటితో సమానంగా వికసించి ప్రజాదరణకు పాత్రమౌతున్నది. ఇందుకోసం కృషిచేసిన చేస్తున్న వారిలో ఒక ప్రముఖుడు శ్రీ చేమర్రాజు భానుమూర్తిగారు. ఇప్పటికే వీరివి 35 శాస్త్ర గ్రంథాలు వెలువడినవి. వీరు సులభ శైలిలో, సరళ గతిని, సుగ్రాహ్య మయ్యే రీతిని ఇటీవల రచించిన 13 పుస్తకాలను గురించి రేఖా మాత్రంగా పరిచయంచేస్తాను.

ఎన్ని సమస్యలను ఎదుర్కొన వలసి వున్నా లెక్కచెయ్యకుండా ఎంతటి త్యాగానికైనా వెనుకంజ వేయకుండా విజ్ఞాన పథంలో ముందుకు సాగిపోవడమే ఆధునిక మానవుల ఆకాంక్ష. ఇప్పుడు సాగుతున్న శాస్త్ర పరిశోధనల ఫలితంగా ఏమి కాబోతున్నది, ఇందువల్ల మానవునికి కలిగేది మహోదయమా లేక మహా వినాశమా అన్ని అంశాలను ''విజ్ఞానం అంటే'' అన్న పుస్తకంలో ప్రస్తావించి ఆశావాదంతో ముగించారు ఈ యువరచయిత. (పుటలు 50, వెల 50 నయా పైసలు.)

''ఎమీబా'' వంటి సూక్ష్మాతి సూక్ష్మ జీవితో ప్రారంభమైన జీవ విలాస పరిణామం మానవునితో అళిరు అయింది. మన సృష్టిలో ఇతర ప్రాణి కోటివలె మానవుడు కూడా జీవ పరిణామ నియమాలకు లోబడినవాడే...మన భూమి వయసు ఇప్పటికి 200 కోట్ల సంవత్సరాలు ఉంటుందని విజ్ఞాన శాస్త్రజ్ఞులు అంచనా వేశారు. అయితే మానవులను పోలిన జీవ జంతులు దాదాపు 10 లక్షల సంవత్సరాలకు పూర్వమే అవతరించినట్లు కొందరు అభిప్రాయ పడుతున్నారు. అది మానవుడు అవతరించి రెండు లక్షల సంవత్సరాలు మాత్రమే అయినదని వాదించేవారు కూడా వున్నారు. ఈ వాదాలలోని నిజా నిజాలు గురించి సెమిటిక్ జాతులు, యూదులు, నీగ్రోలు, మంగోలియనులు మున్నగు అనేక జాతుల మధ్య మనుష్య శాస్త్ర రీత్యా కల తేడాలు, వాటి ప్రత్యేకతలు గురించి ''మానవుడు'' అన్న పుస్తకంలో ప్రస్తావించారు. (పుటలు 32. వెల 37 నయా పైసలు.)

విశ్వాంతరాళం నుంచి రోజూ కాస్మిక్ ద్రవ్యం అతి సూక్ష్మమైన ధూళి రూపంలో దాదాపు ఆరు వేల టన్నుల వరకు భూమి ఉపరితలం అంతటా వర్షించబడుతూ ఉండడం చేత భూమి పరిమాణం పెరుగుతూ వున్నది. భూమి తిరుగుతూ వున్న దని, పెరుగుతూ వున్నదని, అవని ఒక ఆయస్కాంతమని సోదాహరణంగా వివరించడమే కాక భూకంపాలు ఎలా కలుగుతాయో కూడా వివరించారు. శ్రీ భానుమూర్తిగారు ''భూమి'' అన్న పుస్తకంలో (పుటలు 50. వెల 75 నయా పైసలు.)

''పగటి పూట ఒక భానుని దీప్తియే రాత్రివేళ కోట్ల రవుల కాంతి'' అని ఆంగ్ల కవి యంగ్ ''నైట్ థాట్స్'' అనే గ్రంథంలో కవితా రూపంలో చెప్పిన వైజ్ఞానిక సత్య నిరూపణమే ''విశ్వాంత రాళం'' అన్న గ్రంథం. ఇందులో మనకు సూర్యుడు, చుక్కలుగురించి మాత్రమేకాక, * ''బాలచంద్రుడు'' గురించి కూడా ''విశ్వాంత రాళం'' అన్న గ్రంథంలో వివరించారు. సెకండుకు 1,86,000 మైళ్ల వేగంతో ప్రయాణం చేసే రేడియో తరంగం చంద్రోపతలం తగిలి తిరిగి రావడానికి 2½ క్షణాలు పడుతుంది. అలాగే శుక్రగ్రహానికి వెళ్లి రావడానికి తొమ్మిది నిమిషాలు పడుతుంది. గ్రహాంతరయానికై అంతరిక్ష నౌకలను, ఆయత్తం చేస్తున్న ఈ సమయంలో ''విశ్వాంతరాళం'' అన్న గ్రంథం చదువరులకు అమితాసక్తిని కలుగజేయక మానదు. (పుటలు 52. వెల: 63 నయా పైసలు.)

వాతావరణం రహస్యాలనీ, హేమంతం వింతలనీ వివరించి, వాయుశక్తిని ఎలా వినియోగించుకో వచ్చునో సూచించి, వర్షాన్ని కురిపించడం ఎలాగో చెప్పి, వాన రాకడను ముందుగానే సూచించే వాతావరణ శాస్త్ర విశేషాలను తెలియ జెప్పారు ''వాతావరణం'' అన్న గ్రంథంలో (పుటలు 60. వెల 75 నయా పైసలు.)

జీవం నీటిలో ప్రారంభమైంది. ఆదర్శ ప్రాయమైన ఆహారం ఇప్పుడు జలంలో వున్నట్లు తేలుతున్నది. ఆదర్శ వంతమైన ఆహారం గురించి వైజ్ఞానికులు సాగిస్తున్న నిరంతర పరిశోధనల ఫలితంగా మన చెవ్వులలోను, దొరువులలోను, నదులలోను సముద్రాలలోను పుష్కలంగా పెరిగే పచ్చని పాచి ఆదర్శ ప్రాయమైన ఆహార మని తేలింది. ఇటువంటి విషయాలు ''ప్రాణికోటి'' అన్న పుస్తకంలో ప్రస్తావించారు. (పుటలు 75. వెల ఒక రూపాయి.)

ప్రకృతి ఎంతో అందమైనది. వృక్ష సంపదనుంచి మానవుడు పొందుతున్న ప్రయోజనాలను ''సుందర ప్రకృతి''లో తెలియజేశారు. (పేజీలు 58. వెల: 75 నయా పైసలు.)

శిలావిశేషాలు అంటే ఏమిటి? అవి ఎలా ఏర్పడినవి? వైజ్ఞానికులు వాటికి ఎందుకు ప్రాధాన్య మిస్తారు. అద్దాల మేడలలో నివసించే వారు లోపలినుంచి రాళ్లు విసరడం ఈ విజ్ఞాన శాస్త్ర యుగంలో సాధ్యమా? అన్న ప్రశ్నలకు ''ఆవీ—ఇవీ'' అన్న పుస్తకంలో సమాధానాలు దొరుకుతవి. (పేజీలు 56. వెల 63 నయా పైసలు.)

కాస్మిక్ కిరణాలు అనేవి ఏమిటి? వాటి లక్షణాలు ఏమిటి? అంధులకు ''జ్ఞాన నేత్రం'' ఎలా అందుబాటులోకి వచ్చింది. విద్యుచ్ఛక్తి టెలివిజన్, రాడార్ రూపాలలో నేమి ఇతర వైజ్ఞానిక పరికరాల రూపంలో నేమి మానవునికి నమ్మిన బంటు అయి ఆధునిక నాగరిక జీవనాన్ని ఏ విధంగా తీర్చి దిద్దుతున్నది 'విద్యుచ్ఛక్తి'' అన్న పుస్తకం వివరిస్తుంది. (78 పేజీలు. వెల: 75 నయా పైసలు.)

''పరమాణువు ఎంత చిన్నది—దాని పొట్ట చీల్చితే వచ్చే శక్తి ఎంత గొప్పది'' అన్న అంశాన్ని ''అణువులు—పరమాణువులు'' అన్న గ్రంథంలో ప్రత్యేక చిత్ర సహితంగా వివరించారు.

బొగ్గులోను, మానెలోను గర్భితమైవున్న శక్తికి పరోక్షంగా సూర్యుడే కారకుడు. సూర్యుని మహాద్భుత శక్తి అణుగర్భంలో నిబద్ధమై వున్నట్లు శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. ఈ మహావిష్కరణం 2,000 సంవత్సరాలలో ఎలా జరిగిందో ఈ రచయిత ఈ గ్రంథం మూలంగా చెప్పారు. (పేజీలు 80. వెల ఒక రూపాయ.)

ఏ కాలంలో ఏ దేశంలో లభించే ఫలాలు పదార్థాలైనా వాటిని పదిలపరచి చేటి పాడులనా అంద చేయడానికి అపూర్వావకాశాలు ఎలా కలిగినవో, ప్రతి రాత్రి మలి వెచ్చగా, సుఖోష్ణంగా ప్రతి పగలును చలిగా సుఖ శీతలంగా వుండి జీవితం ఆనంద మవాలి కావడానికి దోహదమిచ్చిన రెఫ్రిజరేషన్, ఎయిర్ కండిషనింగు మున్నగు శాస్త్ర విషయాలు ''ఇంటిలో హిమాలయం'' అన్న పుస్తకంలో ప్రస్తావించారు. (పుటలు 24. వెల: ఆరణాలు.)

అది మానవులు నివసించిన గుహలనుంచి ఆధునిక మానవులు నివసిస్తున్న అద్భుత ప్రాసాదాల వరకు గృహ నిర్మాణ విధాన వైశిష్ట్యాలను ''ఇళ్లు—గుళ్లు'' అన్న గ్రంథంలో విశద పరిచారు. ఇండియా, ఇటలీ, టిబెట్టు, ఈజిప్ట్, చైనా, ఆర్కిటిక్, అంటార్కిటిక్ మండలాలలో నివసి గృహ విచిత్రతీరులు, సరస్సులలో చెట్లపై గృహాలు గురించి కూడా ఇందులో ముచ్చటించారు. అలాగే 5,000 సంవత్సరాల పూర్వం నుంచి నేటి వరకు భారతీయ శిల్పం ఏ విధంగా వర్ధిల్లిందో వివరించే ప్రయత్నంలో మహెంజోదారో శిథిలాలనుంచి బయలుదేర దీసి, యూపదార్థరాన్ని పర్యటింపజేసి హిందూ దేవాలయాలను, అజంతా మున్నగు భౌద్ధ క్షేత్రాలను, తాజ్‌మహల్, వంటి నిర్మాణాలలోని ముస్లిం శిల్ప వైభవాన్ని సూక్ష్మంగా చెప్పారు. (పేజీలు 92. వెల: రూపాయి.)

అది మానవుడు ఆధునిక మానవుడుగా పరిణామం చెందడానికి ఎక్కిన మొదటి మెట్ట చక్రం కని పెట్టడమే. దానిని కని పెట్టడంతో విజ్ఞాన శాస్త్ర చక్రం, మానవుని సౌభాగ్య చక్రం గిర్రుని మహావేగంగా తిరుగ నారంభించింది. ఈ చక్రం మూలంగా ప్రపంచం స్వరూపమే మారిపోతున్నది. ఈ మార్పులలో దాగి వున్న రహస్యాలను ''చక్రం కథ''లో శ్రీ చేమర్రాజు భానుమూర్తిగారు బైట పెట్టారు. (పుటలు 58, వెల: 12 ఆణాలు.)

కరింగ బహుమాన గ్రహీత ప్రఖ్యాత ఆంగ్ల వైజ్ఞానిక రచయిత శ్రీ జూలియన్ హక్స్‌లే, ప్రపంచ విజ్ఞాన సమితి సహజశాస్త్ర విజ్ఞాన ప్రచార శాఖ అధిదేత డాక్టర్ జి. రాల్డ్ వెంట్ వంటి ప్రముఖుల ప్రశంసలను ఈ వరకే అందుకొని వున్న శ్రీ భానుమూర్తిగారు ప్రజా సామాన్యంలో విజ్ఞాన విశేషాల ప్రచారం కోసం సాగిస్తున్న కృషి అందరి ప్రశంసలకు కూడా అర్హమైనది. వీరి పుస్తకాలు హిందీలోకి, తమిళ, కన్నడ, మలయాళ భాషలలోకి తర్జుమా అవుతూ వుండడం ముదావహం.

పై 13 పుస్తకాలను చక్కటి చిత్రాలతో, ముచ్చటగా విజ్ఞాన వాహిని శీర్షికకింద విజయవాడ ఆదర్శ గ్రంథ మండలివారు ప్రచురించారు. ప్రతులు వారివద్దనే లభించగలవు.

రష్యను బాల చంద్రునితో విజ్ఞాన శాస్త్రం పట్ల ప్రజల ఆసక్తి పెరిగింది. ఇటువంటి గ్రంథాలు అటువంటి ఆసక్తిని లభ్యదయకర మార్గంలో పెట్టగలవనడంలో సందేహం అణుమాత్రమైనా లేదు.

—సుబ్బారావు

శ్రీ రామకృష్ణ లీలామృతము

(శ్రీ రామకృష్ణుని జీవితచరిత్ర)

రచయితలు: శ్రీ వెదురుమూడి కృష్ణరావు పంతులుగారు, శ్రీ కందుకూరు మల్లికార్జునం గారు, 526 పుటల గ్రంథ మిది. వెలరు. 5. ప్రాప్తి స్థానం: శ్రీ రామకృష్ణ కుటీరం, వెస్టులాపూర్, మద్రాసు—4.

శ్రీ రామకృష్ణ పరమహంస జీవిత చరిత్ర ప్రధానంగా ఆతని అంతరంగ చరిత్ర. అందు మనకు విశేషంగా తెలిసేది ఆ మహా మహుని ఆధ్యాత్మిక వికాసం. భగవంతుని సాక్షాత్కారం కోసం ఆతనికి కలిగిన తృష్ణ, ఆతడు చేసిన అన్వేషణ, ఆతడు పొందిన అనుభూతులు ఈ గ్రంథంలో చక్కగా వివరించబడినవి. శ్రీ రామకృష్ణుని సాధన విధానాలను గురించిన కథలు, ఆతని మహాత్మ్యాన్ని గురించిన గాథలు యిందు వర్ణించబడినవి.

శ్రీ పరమహంసయం దత్యంత భక్తితో రచించబడిన ఈ గ్రంథంలో విమర్శా పూర్వకంగా పరిశీలన చేసేవారికి కొన్ని అత్యుక్తులున్నట్టు తోచడం ఆశ్చర్యంకాదు.

బ్రహ్మ సమాజ నాయకులతో శ్రీ రామకృష్ణునికి గల స్నేహ సౌహార్దాలను గురించి ఈ గ్రంథంలో ప్రత్యేకంగా ఒక ప్రకరణం వ్రాయబడింది. దానిలో— శ్రీ రామకృష్ణుని సాంగత్య ప్రభావం వల్ల బ్రహ్మ సమాజ నాయకులలో కలిగిన భావ పరివర్తనం గురించి చెప్పబడింది. వారు పాశ్చాత్య దృక్పథ ప్రభావం చేత శ్రీ పరమహంస బోధల అంతర్యం పరిపూర్ణంగా గ్రహించలేకపోయినట్టు, గ్రహించినంత మేరకు వారు తమ భావాలను విశాల పరుచుకున్నట్టు, తమ సమాజ క్షేమం కాంక్షించి శ్రీ పరమహంసతో పరిచయం కొంతవరకు అరికట్టడానికి పూనుకున్నట్టు తెలియచెయ్యబడింది. ఈ సందర్భంలో బ్రహ్మ సమాజ మతాదర్శాలను, బ్రహ్మ సమాజనాయకులను గౌరవంతోను, సానుభూతితోను, అర్థం చేసుకొని, బ్రహ్మ సమాజ దృక్పథానికి, శ్రీ పరమహంస దృక్పథానికి గల పోలిక లేవో విభేదాలేవో, వ్యాఖ్యానిస్తే పాఠకులకానికి మహోపకారం కలిగేది.

శ్రీ రామకృష్ణ పరమహంస మహాత్మ్యాన్ని మొట్టమొదట గుర్తించినది బ్రహ్మసమాజ నాయకులు. ఆతని మహాత్మ్యాన్ని పత్రికలద్వారా, ప్రసంగాల ద్వారా లోకానికి మొట్టమొదట వాటినది బ్రహ్మసమాజ నాయకులు.

ఆధ్యా